లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్స్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్

నేడు ఘనంగా ప్రారంభోత్సవం

- అందుబాటు ధరలలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం
- విజయవాడ వెళ్లే అవసరం లేకుండా అన్ని రకాల వ్యాధులకు చికిత్స
- ఎల్లప్పుడు ప్రముఖ వైద్యుల పర్యవేక్షణ
- ప్రారంభోత్సవం సందర్భంగా ఉచిత కన్సల్టెన్సీ
- నిర్వాహకులు మన్నె సత్యనారాయణ



8



18వ వసంతంలోకి...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ - కృష్ణా

సోమవారం 17 ఫిబ్రవరి 2025 పేజీలు 8





## మండలి ఎన్నికల్లో చారిత్రాత్మక మెజారిటీ సాధిద్దాం

- అణచివేత నుండి రాష్ట్రాన్ని కాపడుకునేలా ఫలితాలుండాలి
- జగన్ రెడ్డి విధ్వంసం నుండి రాష్ట్రానికి స్వేచ్ఛను శాశ్వతం చేద్దాం
- ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

2

భారీ మెజారిటీ సాధనే

# లక్ష్యం కావాలి

కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలి : కృష్ణాజిల్లా ఇంచార్జీ మంత్రి సుభాష్

- సేవానిరతి ఉన్న నేత ఆలపాటి
- ఆర్టీసీ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణ రావు
- అవనిగడ్డలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకసమావేశంలో పాల్గొన్న ఇంచార్జీ మంత్రి
- అవనిగడ్డలో స్థానిక నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన కృష్ణాజిల్లా ఇంచార్జీ మంత్రి సుభాష్




అవనిగడ్డ, మేజర్ న్యూస్ : రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధనే ప్రతీ ఒక్కరి లక్ష్యం కావాలని, ఆ లక్ష్య సాధన కోసం తెలుగుదేశం, జనసేనా, బీజెపీ కార్యకర్తలు పని చేయాలని కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంసెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. మిగతా 2లో

# హెల్త్‌కార్డుపై వైద్యసేవలు ఎక్కడ?




- ఉద్యోగులకు హెల్త్ కార్డ్ పై వైద్య సేవలు శూన్యం.
- ఉద్యోగుల గోడు వినని హాస్పిటల్ యాజమాన్యాలు.
- జేఏసీ నేతలు కేవీ శివారెడ్డి, ఏ విద్యాసాగర్



విజయవాడ, మేజర్ న్యూస్ : ఉద్యోగులు ఉపాధ్యాయు పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలకై నిర్దేశింపబడిన హెల్త్ కార్డులు నిరర్థకంగా ఉన్నాయని రిఫరల్ హాస్పటల్లో ఉద్యోగులకు హెల్త్ కార్డుపై వైద్య సేవలు అందడం లేదని, వైద్యసేవ అందించటానికి హాస్పటల్ యాజమాన్యం నిరాకరిస్తున్నాయని, ఉద్యోగులు ప్రతినెల తమ వంతు భాగస్వామ్యాన్ని ప్రభుత్వానికి చెల్లిస్తున్నప్పటికీ, హాస్పిటల్స్‌కి చెల్లింపు జరగటం లేదనే కారణం చూపి వైద్యసేవలు విషయంలో మొండి చేయి చూపిస్తున్నాయని జేఏసీ చైర్మన్ ఏపీ ఎన్జీజిఓ అసోసియేషన్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు కేవీ శివారెడ్డి తెలిపారు. మిగతా 2లో...

# భారీ మెజారిటీ సాధనే లక్ష్యం కావాలి







(మొదటిపేజీ తరువాయి)

ఆదివారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కూటమి నేతలతో ఎమ్మెల్సీ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహం పై మంత్రి సుభాష్ సమీక్ష నిర్వహించి అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు..నేడు జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఎన్నికలని, ఈ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారిటీ సాధనతోనే కూటమి గెలుపుకు సార్థకత చేకూరుతుందన్నారు.. పట్టభద్రుల ఓట్ల నమోదు ఒక ఎత్తయితే వివిధ ప్రాంతాల్లో ఉపాధి కోసం స్థిరపడిన వారిని గుర్తించడం, వారిని ఓటు వేసేందుకు రప్పించడం ప్రధాన సవాల్ అన్నారు.. గడిచిన వైసీపీ పాలనలో యువతకు ఉపాధి కల్పన లేకపోవడంతో యువకులు ఎక్కడెక్కడో స్థిర పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.. మండల స్థాయిలో ఏ ఓటరు ఎక్కడ ఉన్నారు, వారిని ఓటు వేసేందుకు రప్పించడం ఎలా అనే విషయం పై కసరత్తు ప్రారంభించాలని ఈ నెల 21 వతేదీ లోపు మండల భాధ్యులు ఆ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సుభాష్ సూచించారు..

**వైసీపీ పాలనలో కృష్ణా జిల్లా ప్రజా ప్రతినిధులు జిల్లా పేరు చెడగొట్టారు**

వైసీపీ పాలనలో కృష్ణా జిల్లాకు చెందిన కొందరు నేతలు తమ బూతులతో జిల్లా పేరు చెడగొట్టారని, ఎక్కువ బూతులు మాట్లాడిన వారికే పదవులు కట్టబెట్టి జగన్ వారిని ప్రోత్సహించారని సుభాష్ విమర్శించారు.. కృష్ణా జిల్లా అంటేనే ఆ బూతులు మాట్లాడే దరిద్రులు అన్నంతగా చెడు సంకేతాలు ప్రజల్లోకి వెళ్ళాయన్నారు.. దీనికి తోడు గడచిన అయిదేళ్లలో అభివృద్ధి అన్న పదానికి అర్ధమే లేకుండా పోయిందని, కూటమి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో గుంతల రహిత రహదారులు సాధనకు పనులు జరుగుతున్నాయని త్వరలోనే ఆ లక్ష్యాన్ని సాధిస్తామని సుభాష్ ధీమా వ్యక్తం చేశారు.. ఎనిమిది నెలల కాలంలోనే దాదాపు ఆరున్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని తద్వారా రానున్న కొద్ది కాలంలో రాష్ట్రంలో దాదాపు నాలుగు లక్షలకు పైగా యువకులు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతారని మంత్రి సుభాష్ అన్నారు.. ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తి కావడంతోనే మెగా డీఎస్సీ వేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని ఈ విషయాలన్నింటినీ పట్టభద్రులైన ఓటర్లకు వివరించి వారంతా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని సుభాష్ పార్టీ నేతలకు సూచించారు.. ఈ ఎన్నికలలో కూటమి అభ్యర్థికి పోటీ లేనప్పటికీ కార్యకర్తలు అలసత్వం వహించవద్దని, కృష్ణా గుంటూరు జిల్లాల మధ్య ఏ జిల్లాకు ఎంత మెజారిటీ సాధించగలం అన్న విషయంలో రెండు జిల్లాలలోని మూడు పార్టీల నేతలు కార్యకర్తల మధ్య పోటీ అని సుభాష్ అన్నారు..

**సేవానిరతి ఉన్న నేత ఆలపాటి : కొనకళ్ళ నారాయణ రావు**

సేవానిరతి ఉన్న గొప్ప విద్యావేత్త ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని ఆయన గెలుగెలుపు కోసం మూడు పార్టీల నేతలు సమన్వయంతో పని చేయాలని ఆర్టీసీ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు కోరారు.. అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో పాల్గొన్న కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తన సీటును నాదెళ్ల మనోహర్ కోసం త్యాగం చేసి ఆయన గెలుపు కోసం కృషి చేసిన విధ్యావంతుడైన ఆలపాటి రాజేంద్రప్రసాద్ పెద్దల సభకు వెళ్ళడానికి అన్ని అర్హతలు గల వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు నల్లేరు మీద నడక లాంటిదే అని అయితే అలసత్వం దరి చేరకుండా భారీ మెజారిటీ సాధనే ధ్యేయంగా మూడు పార్టీల నేతలు పని చేయాలని కోరారు..

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు బొబ్బా గోవర్ధన్, తలశిల స్వర్ణలత, కొల్లూరు వెంకటేశ్వరరావు, మాచవరపు ఆదినారాయణ, యాసం చిట్టిబాబు, మోర్ల రాంబాబు, మెండు లక్ష్మణరావు, నడకుదుటి జనార్ధనరావు, తుంగల కోటేశ్వరరావు, పరుచూరి దుర్గాప్రసాద్, రావి దుర్గా వాణి, బండే కన కదుర్గ, రావి రత్నగిరి, మెడికొండ విజయ్, బీజేపీ మండల అధ్యక్షులు శోభిలా ఏడుకొండలు, జనసేన వీరమహిళ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మండలి ఎన్నికల్లో చారిత్రాత్మక మెజారిటీ సాధిద్దాం

**అణచివేత నుండి రాష్ట్రాన్ని కాపడుకునేలా ఫలితాలుండాలి**

**జగన్ రెడ్డి విధ్వంసం నుండి రాష్ట్రానికి స్వేచ్ఛను శాశ్వతం చేద్దాం**

**ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర**




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శాసన మండలి ఎన్నికల్లో విజయం గెలుపు ఎప్పుడో తేలిపోయింది. కానీ కృష్ణా జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా మెజారిటీని సాధిద్దామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం ఇన్చార్జి మంత్రి వాశంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రాడ్యుయేట్ ని కలుద్దాం.తన ఓటు కూటమి అభ్యర్థికి వేసేలా ఒప్పిద్దాం అన్నారు. గత ఐదేళ్లు అణచివేత అవహేళనలతో రాష్ట్ర ప్రతిష్టను జగన్మోహన్ రెడ్డి దిగజారిచ్చాడు. ఇప్పుడిప్పుడే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం అమరావతి లాంటి భారీ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్న దిశగా అడుగులు వేస్తున్నాం. గతంలో పోలవరం ప్రాజెక్టును ఎత్తిపోతల ప్రాజెక్టుగా మార్చారు. అమరావతిపై కుల ద్వేషం రుద్ది భూస్థాపితం చేసేందుకు కుట్రలు పన్నారు. పట్టిసీమ ప్రాజెక్టు వ్యతిరేకించి ఇబ్బందులకు గురి చేశారు. పట్టిసీమ లేకుంటే కృష్ణా జిల్లా పరిస్థితి ఏంటో అందరూ ఆలోచించాలి. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే పోలవరం ప్రాజెక్టుకు అమరావతికి కేంద్రం నిధులు ఇచ్చింది. రెండు లక్షల కోట్ల పెట్టుబడులు ప్రధాని నరేంద్ర మోడీ వచ్చి శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు జరిగిన విధ్వంసాన్ని గత 8 నెలలలో జరిగిన అభివృద్ధిని యువతకు వివరిద్దాం.గెలుపు ఎప్పుడో ఫిక్స్ అయిపోయింది. ఇప్పుడు మన దృష్టి మెజారిటీ పైనే.. ఎన్నికల్లో మనం ఇచ్చే మెజారిటీ వైసీపీ నాయకుడు ప్రజల్లోకి రావాలంటేనే భయపడేలా ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కర్మ ఎవరిని వదలదని ఇప్పుడిప్పుడే వైసిపి నాయకులకు స్పష్టమవుతుంది.దాడి చేసి బాధితుడు పైన కేసులు పెట్టిన దుర్మార్గమైన పరిస్థితులకు మూల్యం చెల్లించుకోక తప్పదని వైసిపి నాయకులు గుర్తుంచుకోవాలి. దాడిపై ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు చేసిన వ్యక్తి పైన కేసు పెట్టడం, కిడ్నాప్ చేయడం, బెదిరింపులకు పాల్పడడం వారి దుర్మార్గాలకు అద్దం పడుతుంది. తప్పు మీద తప్పుచేసి చంద్రబాబును దూషించడానికి వైసిపి నేతలు సిగ్గుపడాలి. బందర్లో బియ్యం దొంగ, గుడివాడలో గుట్కా పాండు చట్టం వదిలిపెట్టదని గుర్తుంచుకోవాలి.ఈ భూమండలంలో ఎక్కడ దాక్కున్న చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యమని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, వెనిగంట్ల రాము, మండలి రాజా, కొనకల్ల జగన్నాథ రావు, బూరగడ్డ వేదవ్యాస్, శ్రీనివాస్ రెడ్డి, స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, స్వర్ణలత, గోపీచంద్, బయోడస్ట్ చైర్మన్ విజయకుమార్, బిజెపి నేత శ్రీరామ్ కొండలరావు, గొట్టిపాటి రామకృష్ణ, వీరంకి గురుమూర్తిగ, శంకర్ బాబు పాల్గొన్నారు.

# హెల్త్‌కార్డుపై వైద్యసేవలు ఎక్కడ?

(మొదటిపేజీ తరువాయి)




విజయవాడ గాంధీనగర్లోని ఎన్జీ జిఓ హోమ్‌లో ఆదివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ ల్యాబ్ టెక్నీషియన్స్ రాష్ట్ర సమావేసానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేఏసి చైర్మన్ కె. వి. శివారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉన్నాయని గత ప్రభుత్వంలో ఉద్యోగులు సంబంధించిన ప్రతి విషయం పెండింగ్లో ఉన్నదని, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఎన్జీజీవో రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి ఏ.విద్యాసాగర్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్స్ జీవితకాలంలో ఒక్క ప్రమోషన్ కూడా నోచుకోలేదని వారి జీవితకాలంలో కనీసం ఒక ప్రమోషన్ వచ్చేటట్లు ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయవలసినదని దీనిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం చేసేటట్లు ఎన్జీవో సంఘం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే 100% గ్రాఫ్ కి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదని, దానిని కూడా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కోరారు. వేతన సవరణ కమిటీ ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న డీఎ ల విడుదల, జిపిఎఫ్ సరెండర్ లీవ్, ఎపిజిఎల్ఐ బకాయిల చెల్లింపు వంటి అంశాలపై ఉద్యోగులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం దృష్టి సారించి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. పిఆర్సి కమిటీ నియమకానికి 18 నెలల గడువు ముగుస్తున్నప్పటికీ నేటికీ పి ఆర్ సి కమిటీని నియమించలేదని తక్షణమే పిఆర్సి ని కమిటీని నియమించాలని కోరారు. లాప్ టెక్నీషియన్స్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు వేణు ప్రధాన కార్యదర్శి ఎంఎస్ మూర్తి ల్యాబ్ టెక్నీషియన్స్, కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ సంబంధించిన వివిధ సమస్యలను ఎన్జి జీవో జేఏసీ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువచ్చారు. లాప్ టెక్నీషియన్స్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంట్రాక్ట్ లో ఉన్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మిగతా క్యాడర్లో ఉన్న విధంగానే లీవు పాలసీని ఏర్పాటు చేయాలని, ల్యాబ్ టెక్నీషియన్లకు జీవిత కాలంలో ఒక్కసారైనా ప్రమోషన్ వచ్చే విధంగా 159 పోస్టులను గ్రేడ్ వన్ గా గ్రేట్ చేసి ప్రమోషన్ ఛానల్ కల్పించాలని జీవితకాలంలో ఒక్కసారైనా ప్రమోషన్ పొందే విధానాన్ని రూపొందించాలని కోరారు. లాప్ టెక్నీషియన్స్ కు రిస్క్ అలవెన్స్ యూనిఫామ్ అలవెన్స్ దోబి అలవెన్స్ వంటివేవి రావడం లేదని వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో మాట్లాడిన ఎన్జీజీవో రాష్ట్ర అగ్రనాయకత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి, ల్యాబ్ టెక్నీషియన్లు ప్రమోషన్ ఛానల్ కు సంబంధించి సమావేశంలో చర్చించిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జిజీవో



సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు దస్తగిరి రెడ్డి, జగదీశ్వరరావు, రంగారావు, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు ఘంటా కిషోర్, శ్రీధర్ బాబు, కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు అజయ్ కుమార్ ఫార్మసీ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు రత్నాకర్ రాష్ట్రంలో 26 జిల్లాల నుంచి రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్స్ కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్స్, ఔట్సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్స్ పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలపాటిని అఖండ మెజారిటీతో గెలిపించండి



## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట,ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణంలో కాకాని నగర్, డాంగే నగర్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యా రావు,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని గెలిపిస్తే పట్టబద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏడేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రేయింబర్స్మెంట్ బకాయిలు చెల్లింపులు వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందన్నారు. 2023లో టిడిపి గెలిచిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేశాయన్నారు. గత అసెంబ్లీ ఎన్ని కల్లో పార్టీ విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగ నున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి ఆలపాటి రాజేం ద్ర ప్రసాద్ని అత్యధిక విజయం చేకూర్చాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో పార్టీ సింబల్ ఉంటుందని, క్రమసంఖ్యలో నెంబర్లు ఉండి పేర్లు మాత్రమే ఉంటాయని, కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేరు ఎదురుగా ఉన్న గడిలో 1 వ నెంబర్ వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్ర మంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించండి



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** మేధావులు, యువత, విద్యావం తులు కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘ వేంద్ర అన్నారు. పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య,లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఓటర్లు అందరూ ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి అఖండ మెజారిటీ ఇవ్వాలని వారు కోరారు. రాష్ట్రంలో వైసిపి ఆనవాళ్లే కనపడకుండా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రెడ్డి హాయంలో చెదిరిపోయిన అభివృద్ధి వెలుగులకు నేడు సీఎం చంద్రబాబు తిరిగి జీవం పోస్తున్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీవ్ర అన్యాయం చేసిందని అందుకే జగన్మోహన్ రెడ్డిని గత ఎన్నికల్లో ప్రజలు ఓటుతో ఇంటికి పంపించారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వైసీపీ ఖాళీ అవుతుంది శాసనమండలిలో సైతం వైసీపీ కనుమరుగయ్యేలా యువత తీర్పు ఇవ్వాలి అన్నారు. పేదరిక నిర్మూలన, యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి చదువుకున్న యువత బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గత ఎన్నికల్లో యువత ఓట్లు వేసి కూటమి ప్రభుత్వానికి అఖండ విజయం చేకూర్చారు. ఆ నమ్మకానికి అనుగుణంగా యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకి కట్టుబడి యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా నేడు మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. శాసనమండలిలో యువత తరపున గళం వినిపించడానికి చంద్రబాబు నేతృత్వంలోనే కూటమి ప్రభుత్వం బలపరిచిన కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టబుద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని అఖండ విజయంతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, కౌన్సిలర్స్ గింజుపల్లి వెంకట్రావు, పేరం సైదేశ్వర రావు, ఇందుగుపల్లి ఎంపీటీసీ చావా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**గుడివాడ, మేజర్ న్యూస్ :** లక్ష్మీ పెరుమాళ్ళ, ప్రభావతి దంపతులు, చౌదరి రాయన్న జ్ఞాపకార్థం ఆదివారం రోటరీ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో స్థానిక కోతి బొమ్మ సెంటర్లోని ప్రభావతి గార్డెన్స్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిఖిరాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ అధ్యక్షుడు రాజశేఖర్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ ఆదివారం పేదల కోసం ఏర్పాటుచేసిన ఉచితంగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్స్ డాక్టర్ పి. సూర్యచంద్రరావు, గుళ్ళపల్లి కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్పై పరువు నష్టం దావా నోటీసులు జారీ



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ :** మండల తహశీల్థార్ పి. మనోహర్ కు పరువు నష్టం లీగల్ నోటీస్ ను పట్టణ సీనియర్ న్యాయవాది సామినేని వెంకటేశ్వరరావు ద్వారా పేటకు చెందిన మహమ్మద్ జావిద్ అహ్మద్ పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుత ఎఫ్ఏసీ తాసిల్దార్ గా పనిచేస్తున్న పి.మనోహర్ గతంలో కూడా ఉప తాసిల్దారుగా, ఫుల్ అడిషనల్ తాసిల్దారుగా పనిచేసిన కాలంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు అని తిరిగి మరల మూడు నెలల క్రితం జగ్గయ్యపేట తాసిల్దార్ హోదాలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఫుల్ అడిషనల్ చార్జిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మండల తాసిల్దారుగా పి మనోహర్ కొనసాగటం వల్ల గతంలో జరిగిన అనేక రకాల అవకతవకలు అక్రమాలకు సంబంధించిన రికార్డులను తారు మారే చేసే ప్రమాదం ఉందని అదేవిధంగా ప్రస్తుత కాలంలో ప్రైవేటు వ్యక్తులను సొంతంగా ఏర్పాటు చేసుకొని రెవిన్యూ పరమైన కార్యక్రమాలను వారి ద్వారానే నిర్వహిస్తున్నందున జిల్లా కలెక్టర్ వారికి నేను ఫిర్యాదు చేయటం జరిగింది తెలిపారు. ఇటీవల నా యొక్క సొంత పనిమీద రెవెన్యూ కార్యాలయానికి వెళ్ళగా నన్ను చూసి అక్కడే ఉన్న తాసిల్దార్ పి.మనోహర్ నా వద్దకు వచ్చి నా పట్ల అసభ్య పదజాలంతో దూషిస్తూ, నాపైనే ఫిర్యాదులు చేస్తావా నీ అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడటం జరిగింది అని అన్నారు. తాసిల్దార్ మనోహర్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తూ నాపై దుర్భాషలాడి, దౌర్జన్యం చేసి అవమానకరంగా ప్రవర్తించి పరువు తీయటం జరిగింది. తాసిల్దార్ మనోహర్ తీరుపై సీనియర్ న్యాయవాది సామినేని వెంకటేశ్వరరావు ద్వారా పరువు నష్టం లీగల్ నోటీసు ఇవ్వటం జరిగిందని తెలిపారు.

## సీనియర్ నటి సి.కృష్ణవేణి మృతికి సంతాపం తెలిపిన కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సీనియర్ నటి సి.కృష్ణవేణి మరణం పట్ల రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంతాపం తెలిపారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బాలనటిగా సినీ రంగప్రవేశం చేసి, తెలుగు, తమిళ, కన్నడ చిత్రాలలో నటించి ప్రేక్షకుల్ని మెప్పించారు.రంగస్థల నటి, సినీ నేపధ్య గాయని, నటి,, నిర్మాతగానే కాక, తెలుగు సినీరంగానికి ఎన్నో చిరస్థాయి గుర్తింపులు అందించారు.మనదేశం చిత్రంతో తెలుగు తెరకు ఎన్టీఆర్, ఎస్వీఆర్, ఘంటసాల వేంకటేశ్వర రావు లాంటి ఉద్దండులను పరిచయం చేశారు. గొల్లభామ చిత్రం ద్వారా అంజలీ దేవిని తెలుగు సినిమాకు పరిచయం చేసారు. తన అద్భుత నటనతో ప్రేక్షకుల హృదయాలలో తనకంటూ ప్రత్యేక స్థానం కల్పించుకున్న కృష్ణవేణి మరణం తెలుగు వారికి అత్యంత బాధాకరం.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తున్నా. కృష్ణవేణి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్




**కంచికచర్ల ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ :** స్థానిక విజయరాణి పాఠశాల పూర్వ విద్యార్థుల బృందం చే పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు విజయవంతం అయినదని పాఠశాల ప్రధానోపాధ్యాయిని రెవరెండ్ సిస్టర్ క్రీస్తు రాణి తెలిపారు.దాదాపు వివిధ వ్యాధులకు సంబంధించిన రోగులు 675. మంది బిపి. షుగర్,'స్కిన్ కళ్ళు ఎముకలు, పళ్ళు యొక్క సంబంధించిన ప్రత్యేక వైద్యులచే పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ పాఠశాల యందు విద్యను అభ్యసించి ముఖ్యమైన వైద్య వృత్తిలో సామాజిక బాధ్యతను నిర్వర్తించుట కొరకు విచ్చేసి వారి యొక్క ఉదార స్వభావాన్ని పాఠశాల యాజమాన్యం తరపున వారి విలువైన సమయాన్ని వెచ్చించినందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.నైతిక విలువలు క్రమశిక్షణ తో ఉన్నత స్థాయిలో నిలిచిన డాక్టర్ల బృందాన్ని చూచి ఎంతో గర్వపడుతున్నామని తెలియజేస్తూ ఈ మెడికల్ క్యాంపులో ఎన్సిసి విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

## రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షులుగా ఊటుకూరి సుధీర్ నియామకం




**పెడన,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం తృతీయ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత కార్యవర్గ అధ్యక్షులు డీకే నాగరాజు, ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, కోశాధికారి ఉప్పు కనకారావు నూతన కార్యవర్గ సభ్యులు చే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా బండారులంకకు చెందిన ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రాష్ట్ర సంఘం అధ్యక్షులుగా, ప్రొద్దుటూరు కి చెందిన మాడిశెట్టి శివ శంకరయ్య ప్రధాన కార్యదర్శిగా ఏలూరు కి చెందిన కొండపల్లి పరమేశ్వరరావు కోశాధికారిగా ప్రమాణం చేశారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లాకి చెందిన పులి రామచంద్రరావు రాష్ట్ర దేవా సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడిగా ప్రమాణం చేశారు. అదేవిధంగా పెడన పట్టణానికి చెందిన వూటుకూరి ఏకనాథ్ సుధీర్ కుమార్ ని దేవాంగ రాష్ట్ర సంక్షేమ సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమించారు. రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉప కోశాధికారిగా పెడనకు చెందిన పుచ్చల వీరకోట సుబ్రహ్మణ్యం నిమించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అనుబంద సంస్థ చేనేత విభాగం రాష్ట్ర కోశాధికారిగా కప్పలదొడ్డి గ్రామానికి చెందిన మేడక విశ్వేశ్వరరావు నియమించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా మచిలీపట్నం చెందిన యర్ర శ్రీనివాస్ ని నియమించారు. వీరందరి చే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో కటకం సుబ్బారావు, ఇనుమర్తి శ్రీనివాస్, బట్ట నాగ రాజేష్ రాజేష్, కారుపర్తి వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోండి










## ఘనంగా జరిగిన గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ 44వ వార్షికోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంకేతిక విద్యా బోర్డు కార్యదర్శి జివి రామచంద్రరావు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** క్రీడా, సాంస్కృతిక, సాంకేతిక విద్యా విజయాల వేదిక గుడ్లవల్లేరు ఎఎఎన్ఎం, వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల 44 వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. వార్షికోత్సవ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా బోర్డు ఇన్చార్జ్ కార్యదర్శి జి.వి. రామచంద్రరావు ముఖ్య అతిథిగా, పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థి, వరంగల్ నిట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్రీహరి గౌరవ అతిథిగా, ఎన్ఎస్ఎఫ్ లోకల్ చాప్టర్ చైర్మన్ సూరపనేని వెంకటరత్నం విశిష్ట అతిథిగా విచ్చేసారు. తొలుత అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించగా ప్రిన్సిపాల్ ఎన్. రాజశేఖర్ అధ్యక్షత వహించి కళాశాల ప్రగతి నివేదిక 2024-25లో జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు సాధించిన విజయాలు, వివిధ సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్న విజయాలు వివరిస్తూ విద్యార్థులను అభినందిస్తూ ఉపన్యసించారు. గౌరవ అతిథి డా.పి.శ్రీహరి మాట్లాడుతూ తాను చదివిన కళాశాలకే అథితిగా రావడం ఎంతో ఆనందంగా ఉందని, నేను ఇంతటి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కారణం ఈ పాలిటెక్నిక్ అని, ఇక్కడున్న సదుపాయాలు, సలహాలు ఎవ్వరినైనా మార్చేయగలవని పేర్కొంటూ, విద్యార్థుల నృత్య ప్రదర్శన తనను ఎంతగానో ఆకట్టుకుందని సంతోషాన్ని వ్యక్తం చేసారు. విద్యార్థులందరూ మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ముఖ్య అతిథి జి.వి.రామచంద్ర రావు మాట్లాడుతూ గోల్డ్ మెడల్స్, కాష్ అవార్డ్స్ సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, ప్రతి విద్యార్థి కుటుంబ పరిస్థితులు బట్టి భవిష్యత్తును చక్కని మార్గంలోకి మలచుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని, విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని అలాంటి విద్యార్థులే గొప్ప స్థాయికి చేరుకుంటారని, అలాగే విద్యార్థులు డిప్లొమా తర్వాత ఉద్యోగాలపై దృష్టి పెట్టినట్లయితే మంచి అనుభవం, ఆదాయము కూడా గడించి ఉన్నత స్థాయికి వెళ్లొచ్చని సలహా ఇచ్చారు. విశిష్ట అతిథి సూరపనేని వెంకటరత్నం మాట్లాడుతూ గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ నాకెంతో ప్రత్యేకమని ప్రతి ఏటా నార్త్ సౌత్ ఫౌండేషన్ ద్వారా వచ్చే స్కాలర్స్ ఎక్కువగా ఈ పాలిటెక్నిక్ కే వస్తాయని తెలిపారు. అదే విధంగా ఇసిఇ చివరి సంవత్సరం చదువుతున్న కుమారి ఆలూరి లలిత కోమలి, బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ గా ఎంపికైనందుకు సంతోషంగా వుందని ఈ స్థానంలో నిలబడానికి కారణం అద్యాపకులు, తల్లి దండ్రులు కారణమని, విద్యను ఒక లక్ష్యంతో అభ్యసిస్తూ తమ వంతు కృషి చేస్తే విజయాలు తప్పక వరిస్తాయని తన తోటి విద్యార్థులకు వివరించింది. తనకు సహకరించిన ప్రిన్సిపాల్ కి, అద్యాపకులకు, యాజమాన్య సిబ్బందికి తన కృత్ఞతలు తెలిపింది. అలాగే ఎ.ఐ.ఎమ్.ఎల్ చివరి సంవత్సరం చదువుతున్న భూక్యా జయ కుమార్, ఓవరాల్ బెస్ట్ అవుట్ గోయింగ్ స్పోర్ట్స్ పర్సన్ గా ఎంపికైనందుకు సంతోషంగా వుందని విద్యార్డులు చదువుతో పాటు ఆటలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తన ఆనందాన్ని వ్యక్త పరిచాడు. తనకు సహకరించిన ప్రిన్సిపాల్ కి, అద్యాపకులకు, యాజమాన్య సిబ్బందికి, ఫిజికల్ డైరెక్టర్‌కి తన కృతజ్ణాతలు తెలిపాడు.

అనంతరం 2021-24 సంవత్సరంలో ఉత్తీర్ణులైన వారిలో బ్రాంచ్ టాపర్స్ కు బంగారు పతకాలను అందచేశారు. అలాగే 2024 - ఈసెట్ లో టాప్ ర్యాంకులు సాధించిన వారిని నగదు పారితోషకాలతో ప్రోత్సహించారు. అలాగే 2021-24 లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ పాలిటెక్నిక్ టాపర్ గా నిలిచిన కుమారి ఆలూరి లలిత కోమలి, బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ గా, వివిధ స్థాయిల ఆటల పోటిలలో విశేష ప్రతిభ కనబరిచిన భూక్యా జయ కుమార్ ని పాలిటెక్నిక్ క్రీడా క్రీడాకారుడిగా గుర్తించి జ్ఞాపికను ముఖ్య అతిథుల చేతులు మీదుగా అందించారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరాలలో టాపర్స్ గా నిలిచిన వారికి రు.35 వేల విలువగల పుస్తకాలను బహుకరించారు. పాలిటెక్నిక్ బోర్డ్ ఎగ్జామినేషన్‌లో 100% ఉత్తీర్ణత సాధించిన అధ్యాపకులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అదించారు. చివరిగా పాలిటెక్నిక్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించగా, కార్యక్రమానికి యాజమాన్య సభ్యులు, ప్రెసిడెంట్ వల్లభనేని సుబ్బారావు, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ వి.సత్యనారాయణ రావు, కో-సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ వి.రామకృష్ణ, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. కరుణ కుమార్, ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపాల్ డా. లక్ష్మణరావు, ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ ఇంగ్లీష్ మీడియమ్ హై స్కూల్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాస మూర్తి, ప్రిన్సిపల్ సాతులూరి లీనా, పాలిటెక్నిక్ విభాగాదిపతులు, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## విఘ్నేశ్వరస్వామివారి దేవస్థానంలో లక్ష్మీగణపతి హోమం

**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ మెయిన్ రోడ్‌లో వెంచేసిన శ్రీ విగ్నేశ్వరస్వామివారి దేవస్థానములో ఆదివారం మాగమాసం బహుళ చవితి శంకష్టహర చతుర్థి, హస్తానక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారి ఆలయ ఆవరణలో శ్రీ లక్ష్మీగణపతి హోమం పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భముగా 120 మంది ఉభయదాతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క హోమం, పూజాకార్యక్రమాలను దేవస్థానం అర్చకులు కపిలవాయి గోపాలశాస్త్రి సోదరులు, మల్లాది గణేష్ శర్మ, రమాకాంత్ శాస్త్రి జరిపించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్, సభ్యులు పంచుమర్తి శ్రీనివాసరావు, లోయ వాసు, విక్కుర్తి పోతురాజు, వీరమాచనేని శైలజ, సెలంకాయల లీలాకుమారి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును విద్యావంతులు విధిగా వినియోగించుకోవాలి



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ :** ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల నిఘా వేధిక రాష్ట్ర కన్వీనర్ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం తన కార్యాలయం లో విలేఖరులతో మాట్లాడుతూ ఓటర్లు కుల మతాల కతీతంగా, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా, పట్టభద్రుల సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిని ఎంచుకోవాలని సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సామినేని కంటి హాస్పిటల్ ప్రారంభోత్సవం



ప్రారంభోత్సవంలో పాల్గొన్న సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** పట్టణంలో జె ఆర్ సి కాలేజీ రోడ్డులో ప్రముఖ కంటి వైద్య నిపుణులు సామినేని దీపక్ నూతనంగా ఏర్పాటు చేసిన "సామినేని కంటి హాస్పిటల్" ప్రారంభోత్సవంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాపు రాక్స్ ఫౌండర్ పెద్దిరెడ్డి శివభాస్కర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల కొండ,న్యాయవాది రాము,అల్లూరి భాస్కర రావు, దాచేపల్లి శ్రీనివాసరావు, సనక మురళి తదితరులు పాల్గొన్నారు.





## సామినేని కంటి హాస్పటల్ ప్రారంభోత్సవం అభినందనీయం

### నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

పట్టణంలో విజయవాడ రోడ్డు కమల సెంటర్‌లో సామినేని బాబ్జి నూతనంగా ఏర్పాటు చేసిన సామినేని కంటి హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన మాజీ డైరెక్టర్ నంబూరి రవి, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్,ఎల్ ఐ సి రిటైర్డ్ ఎంప్లాయ్ అమర్నాథ్, సనకా మురళి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సామినేని కంటి హాస్పటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తాతయ్య



పట్టణంలో విజయవాడ రోడ్డు కమల సెంటర్‌లో సామినేని బాబ్జి నూతనంగా ఏర్పాటు చేసిన సామినేని కంటి హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



## ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## ఎన్టీఆర్ స్టేడియంలో 10కె రన్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**గుడివాడ, మేజర్ న్యూస్ :** చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రావీణ్యం సంపాదిస్తే శారీరక దృఢత్వంతో పాటు, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం రూపకర్త స్వర్గీయ పర్వతనేని జగన్మోహన్రావు మెమోరియల్ 10కె రన్ పోటీలు ఆదివారం ఉదయం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో స్వర్గీయ పర్వతనేని జగన్మోహన్రావు విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే, 10కె రన్ పోటీలను ప్రారంభి, క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ చేస్తున్న కృషిలో భాగంగా, సందడి వాతావరణం లో 10 కే రన్ పోటీలు నిర్వహించడం అభినం దనీయమన్నారు. పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, యువతకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, నేడు పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు పట్టుదలతో కృషిచేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

10 కె రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, అంతర్జాతీయ కోకో రిఫరీ మడక ప్రసాద్, స్టేడియం కమిటీ సభ్యులు, పలువురు కోచ్ లు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.






# 1984లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం రుస్తుంబాద ఉన్నత పాఠశాల 1984లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి అప్పటి గురువులు ముక్తేవి వెంకట సీతారామచంద్రమూర్తి, కట్టమూడి సువర్చలాదేవి, బత్తిన రత్నకుమారి, వేమూరి మైథిలి రాణి, విచ్చేశారు పూర్వ విద్యార్థులు కలిసి ఆనాటి గురుదేవులకు శాలువా కప్పి సన్మానం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పరంపర ఇలాగే కొనసాగాలని మీరందరూ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ఉండాలని చెప్పారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు న్యాయ సదస్సులు వైద్య సదస్సు అనేకం జరగాలని ఆకాంక్షించారు మీ అందరిని చూస్తుంటే మాకు చాలా ఆనందంగా ఉంది అంటూ మురిసిపోయారు.

ఈ కార్యక్రమానికి చిట్టా ఆంజనేయ శాస్త్రి అధ్యక్షత వహించగా జొన్నలగడ్డ విజయకుమార్ ఉదయగిరి సురేష్ పి శాంతారామ్ రామలక్ష్మి తదితరులు ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సమావేశంలో కోఆర్డినేటర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసుకుని పేదలకు సహాయం చేయాలని ఆకాంక్షించారు ఉదయగిరి సురేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు ఈ సమావేశంలో దాదాపు 50 మంది వరకు పాల్గొని వారి ఆలోచనలు పంచుకున్నారు

# జిల్లా కలెక్టర్ పర్యటన రాజకీయం చేయడం అత్యంత దురదృష్టకరం

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ నెట్ క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్



పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో శుక్రవారం పర్యటించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా పర్యటనను వివాదం చేయడం అత్యంత దురదృష్టకరం బాధాకరమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ నెట్ క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్ అన్నారు. పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, తన భార్య అయిన వేల్పుల పద్మకుమారి తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లినందున, జిల్లా కలెక్టర్ వస్తున్నారని తెలిసి మర్యాదపూర్వకంగా కలిసేందుకు సంపద కేంద్రం వద్దకు తాను వెళ్లానని చెప్పారు. అక్కడ కలెక్టర్ ఎన్నికల కోడ్ ఉన్నందున తాను ఎవరితో మాట్లాడనని, ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వాత మరొకసారి వస్తానని చెప్పడంతో తాను వెనక్కి వెళ్లిపోయానని వివరించారు. ఆ తర్వాత పర్యటనలో తాను పాల్గొనలేదని రవికుమార్ స్పష్టం చేశారు. బాధ్యత కలిగిన ఒక పౌరునిగా, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్గా, గ్రామ అభివృద్ధిలో తాము భాగస్వామ్యుల మయ్యామని, చెప్పారు. జిల్లా కలెక్టర్ కు తాను ఎవరో అసలు తెలియదని, తన పొలిటికల్ హోదా కూడా తెలియదని రవికుమార్ చెప్పారు. జిల్లా కలెక్టర్ ను తెలుగుదేశం పార్టీ శ్రేణులు కూడా కలిశాయని, వారికి కూడా తనకు చెప్పినట్లే ఆయన చెప్పారని రవికుమార్ అన్నారు. కొంతమంది వ్యక్తులు విపరీతమైన రాజకీయ కక్షతో, రాజకీయ విద్వేషంతో, మా కుటుంబ ఎదుగుదలను చూడలేక, భరించలేక, విద్వేషపూరితమైన కుట్రపూరితమైన ఆలోచనలు చేస్తున్నారని చెప్పారు.... వారు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలు చేసినా, తమకు ఎంత నష్టం కలిగించినా, వాటిని ఎదుర్కొనేందుకు భరించేందుకు సిద్ధంగానే ఉన్నామని చెప్పారు. ప్రతిరోజు మాపై పిటిషన్ లు పెట్టించడమే ఒక వ్యాపకంగా మారిందని అన్నారు. ఒక నిజాయితీ కలిగిన, అధికారికి, కొత్తగా జిల్లాకు వచ్చిన అధికారికి రాజకీయ ఉద్దేశం అంటగట్టడం సమంజసం కాదని రవి కుమార్ పలికారు.

## నూకలమ్మకి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం చిలకలపూడిలో వేంచేసి ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి సంబరాలు సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కొండలమ్మను దర్శించిన వేలాది భక్తులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 20 వేలమందికి పైగా




భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించి నారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్ వి వి సత్యనారాయణ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసారు

## డీపీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శిల ఎన్నిక ఏకగ్రీవం







**వత్సవాయి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** మండలంలో మక్కపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వత్సవాయి మండల డిపిఆర్టియు శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా రెమిడాల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జక్క రవీంద్ర నాథ్, మహిళా అధ్యక్షురాలుగా చిట్టిపోతుల కరుణ, కోశాధికారిగా కె.శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఎన్నికల పరిశీలకులుగా డిపిఆర్టియు రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షులు ముక్కా సత్య నారాయణ, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి ప్రభాకర్, రాములు నాయక్ ఆధ్వర్యంలో ఎన్నిక ప్రక్రియను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముక్కా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలో, మండలంలో డిపిఆర్టియు శాఖ సంఘ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పనిచేయాలని ఆయన అన్నారు. వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. తదనంతరం మర్రి ప్రభాకర్ మాట్లాడుతూ వత్సవాయి మండల శాఖ అతి తక్కువ కాలంలో బలోపేతమైనదని కొనియాడారు. అదే స్ఫూర్తి తో నూతన కార్యవర్గం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వై. మల్లేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ అజ్మీర్ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జాన్, బిహెచ్.మోంగియా, బి.పూర్ణయ్య, అజ్మీరు వెంకటప్పయ్య తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాయి ఆచూకీ తెలపండి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు రాబర్ట్సన్ పేట పోలీస్ స్టేషన్ కేసు నెంబర్ 156/2018 సంవత్సరం సీసీ నెంబర్ 267/2018 కేసులోని ముద్దాయి ఏ2 షేక్ సిరాజ్, తండ్రి బీబా 30 సం.లు ముస్లిం డోర్ నెం. 30/41-12 పీకేఎం కాలనీ మచిలీపట్నం. అను అతనిపై మచిలీపట్నం ఫస్ట్ ఎడియం కోర్టులో కేసు ఉండటం వల్ల కోర్టుకి హాజరు కాకపోవటం వల్ల అతనిపై అరెస్టు వారెన్ట్ జారీ అయ్యి తదుపరి 82,83 సి ఆర్ పి సి ప్రకారం ప్రకటించబడిన నేరస్తుడై ఉన్నాడు అతని ఆచూకీ తెలిసినవారు గానీ లేదా సదరు ముద్దాయి గాని ది 21 /3/ 2025 తేదీ ఉదయం 10:30 గంటలకు మచిలీపట్నం ఫస్ట్ ఏడియం కోర్టుకి హాజరు కాగలరని పత్రికా ప్రకటనగా తెలియజేయడమైనది ఇట్లు రాబర్ట్సన్ పేట పోలీసు వారు.

## స్వచ్ఛతతోనే ఆరోగ్యవంతమైన సమాజం

### సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ శారమ్మ

**గన్నవరం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత మన ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని సూపరింటెండెంట్ డాక్టర్ శారమ్మ అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ధ్ర కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శారమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచ కోవాలన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అందరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు తమవంతు భాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో అందరు భాగస్వాములు కావాలన్నారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి

## జై భీమ్ శ్రీనివాస్ ఆర్థిక సహాయం



**నందిగామ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:** బత్తినపాడు గ్రామంలో బత్తినపాడు గ్రామ ప్రజలందరూ కలిసి 4 సెంట్ల స్థలంలో అతిపెద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని భారీ నిర్మించబోతున్నారు. ఈ నేపథ్యంలో బత్తినపాడు గ్రామానికి సంబంధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ ఆర్గనైజేషన్ ఆదివారం ప్రముఖ న్యాయవాది తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అధ్యక్షులు అయిన జైభీమ్ శ్రీనివాస్ ని తెలిసిన సందర్భంగా తన వంతుగా 10 వేల రూపాయల 10000 నగదును కమిటీ ఆర్గనైజర్స్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం అందజేశారు.

## జనసేన నేతను పరామర్శించిన మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామజనసేన పార్టీ అధ్యక్షుడు మండలి ఉదయభాస్కరును నియోజకవర్గయువనాయకులు మండలి వెంకట్రామ్ ఆదివారం ఉదయం పరామర్శించారు. ఉదయ్ భాస్కర్ తండ్రి మండలి వెంకట శివాజీబాబు శనివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న వెంకట్రామ్ పులిగడ్డ లో ఉదయ భాస్కరును పరామర్శించారు. శివాజీబాబు మృతి పట్ల తన సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయనవెంట జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మండలి శివప్రసాద్, సీనియర్ నాయకులు మండలి శేషు, పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజారిటీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలి

### రాష్ట్ర మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి, విద్యావేత్త ఆలపాటి రాజేంద్రప్రసాదుకు ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం అవనిగడ్డలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. మంత్రి సుభాష్, జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, జనసేన నేత మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీకులు కనపర్తి శ్రీనివాసరావు, తెలుగుదేశం సీనియర్ నేత బొబ్బా గోవర్ధన్ లు నేరెళ్ళపాలెం,



పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఓటర్లు అయిన యువత, మహిళలు, విశ్రాంత ఉద్యోగులు, వ్యాపారులు, ప్రయివేట్ ఉద్యోగులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విభిన్న రంగాల్లో స్థిరపడిన పట్టభద్రులను కలిసి కరపత్రాలు అందచేసి ఓట్లు అభ్యర్థించారు. ఏడు నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించి ఆలపాటికి మద్దతు కోరారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వేంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, ఆదినారాయణ, జనసేన మత్స్యకార విభాగం రాష్ట్ర నాయకులు లంకె యుగంధర్, టీడీపీ మండలాధ్యక్షులు యాసం చిట్టిబాబు, నడకుడిటి జనార్ధనరావు, మెర్ల రాంబాబు, మెండు లక్ష్మణరావు, రావి దుర్గా వాణి, బందే కనకదుర్గ, రావి రత్నగిరి, మేదికొండ విజయ్, బీజేపీ మండల అధ్యక్షులు శోభిల ఏడుకొండలు, జనసేన మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా నేరెళ్లపాలెం బస్టాప్ వద్ద అంబేద్కర్, జగజ్జీవన్ విగ్రహాలకు ఘనంగా నివాళులు అర్పించారు..

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భద్రాద్రి రామయ్యను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం దర్శించుకుని స్వామి వారి సేవలో తరించారు. రాములవారిని, సీతమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఆయన వెంట మోపిదేవి జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు దంపతులు, మిత్రులు ఉన్నారు.

## దివంగత కటికల వెంకట కుటుంబరావు - దివంగత వెంకట సుబ్బమ్మ ప్రథమ వర్ధంతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెంలో జనసేన పార్టీ నాయకులు కటికల వెంకట నాగ బసవ పున్నయ్య తల్లిదండ్రులు దివంగత కటికల వెంకట కుటుంబరావు - దివంగత వెంకట సుబ్బమ్మ ప్రథమ వర్దంతి ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ వెంకట సుబ్బమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ దివంగత కటికల వెంకట కుటుంబరావు దివిసీమ గాంధీ, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావుకి ముఖ్య అనుచరులుగా, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కి ఆత్మీయులుగా వుండే వారని స్మరించుకున్నారు. కార్యక్రమంలో కటికల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రులు ఆలపాటి రాజేంద్రప్రసాదును గెలిపించాలి

### కే.కొత్తపాలెంలో మండలి వెంకట్రామ్, మత్తి వెంకటేశ్వరరావు, కూటమి నాయకుల ప్రచారం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టభద్రులు ఆలపాటి రాజేంద్రప్రసాదును గెలిపించాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం సాయంత్రం మోపిదేవి మండలం కే.కొత్తపాలెంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు విచ్చేసి ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ప్రతి ఒక్కరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, మండల కో-ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు రావి రత్నగిరి, ఎంపీటీసీ కొమ్ము పవన్, టీడీపీ, జనసేన గ్రామ అధ్యక్షులు దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్, మత్తి వంశీ, నీటి సంఘం అధ్యక్షులు మత్తి నాగమల్లేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి...

## దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత









**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు.

రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్ పో లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్‌ల్లో 20 ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత,జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ఢిల్లీ పర్యటనకు వచ్చిన మంత్రి సవితకు ఏపీ భవన్ లో ఘన స్వాగతం లభించింది.

# స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అసోసియేషన్ అధ్యక్షుడిగా కె.ఎస్. రంగసాయి ఏకగ్రీవ ఎన్నిక**

**ఉపాధ్యక్షులుగా కె. అనిల్ కుమార్ రెడ్డి, వై. సురేష్ బాబు, కె. పరశురామ్**

**ప్రధాన కార్యదర్శిగా బి. గోపీనాథరావు**

**చిన్న, మధ్య తరహా పత్రికల అభివృద్ధికి కృషిచేస్తామని నూతనకార్యవర్గం ప్రకటన**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. నగరంలోని ఐలాపురం హోటల్లో జరిగిన అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్‌లో నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ జరిగింది. ప్రముఖ ప్రచురణకర్త, సంపాదకులు కె.ఎస్. రంగసాయి అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కె. అనిల్ కుమార్ రెడ్డి, వై. సురేష్ బాబు, కె. పరశురామ్, ప్రధాన కార్యదర్శిగా బి. గోపీనాథరావు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా పి. శ్రీనివాసరావు, జి. రఘురాములు, టి. ప్రేమ్ నాథ్, కోశాధికారిగా డి.వి. రమణ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎస్. గౌరి మహేష్, డి. చాంద్ బాషా, ఎం. మునికృష్ణయ్య, పి. హుస్సేన్ ఖాన్, బి. ప్రసాద్, ఎం. జగదీష్, ఎ. సుబ్బారావు, ఎ. గోపాలవర్మలను ఎన్నుకున్నారు. చిన్న, మధ్య తరహా పత్రికల అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం ఈ సందర్భంగా ప్రకటించింది

# సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపడుతున్నాం

## మహాశివరాత్రి బ్రాహ్మోత్సవాలను ఘనంగా సమన్వయంతో నిర్వహించండి : హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రాష్ట్రంలో పలు బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, వైభవంగా నిర్వహించుటకు సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా దర్శన భాగ్యం కల్పించాలని ముందస్తుగా మంత్రుల బృందం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి పక్కాగా జరిగేలా చూడాలని ఇచ్చిన ఆదేశాలు మేరకు సమీక్షిస్తూ శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ దేవి అమ్మవారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయం సమావేశ మందిరం నందు రానున్న మహాశివరాత్రి 2025 ఏర్పాట్లపై హోం శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఈ. ఓ బాపిరెడ్డీ, ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి లతో కలిసి పలు శాఖల అధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాన్య భక్తులకు మంచి దర్శనం కలిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికంగా భక్తులు రానున్న నేపథ్యంలో ప్రణాళికలు పక్కాగా ఉండాలని, బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ముఖ్యమంత్రి అత్యంత జాగ్రత్త గా చేపట్టాలని ఆదేశించి ఉన్నారని తెలుపుతూ రెవెన్యూ,పోలీస్, దేవాదాయ శాఖ పలు శాఖలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని, వీఐపీ ల దర్శనాలకు టైం స్లాట్ ఏర్పాటుకు సమీక్షించాలని, భక్తులకు అందరికీ దర్శన భాగ్యం ఉంటుందని భరోసా కల్పించమని సూచించారు. హోల్డింగ్ ఏరియా, పార్కింగ్ ప్రాంతాలు సక్రమంగా నిర్వహణ, పార్కింగ్ ప్రాంతంలో టాయిలెట్స్ ఏర్పాటు, స్ట్రేచర్స్, మెడికల్ టీమ్స్, మందులు సరిపడా ఏర్పాటు ఉండాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా భక్తుల సంతృప్త స్థాయి పెరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రోన్లు సీసీ కెమెరాలు ఏర్పాటు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ పక్కాగా ఉండాలని తెలిపారు. వీఐపీలకు ప్రత్యేక టైమ్ స్లాట్ ఏర్పాటు చేయాలని, సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా దర్శనం చేయించాలన్నారు. ట్రాఫిక్, క్రౌడ్ మేనేజ్మెంట్ తగినంత బందోబస్తు ఏర్పాటు , మెడికల్ క్యాంపు ఏర్పాటు, హాస్పిటల్ టై అప్, శానిటేషన్ తదితర అంశాలు పక్కాగా ఉండాలని సూచించారు. ఎంఎల్ఏ, ఈఓ మాట్లాడుతూ 13 రోజుల మహాశివరాత్రి కార్యక్రమాలలో క్యూ లైన్ నందు భక్తులకు లడ్డు ప్రసాదం ఉచితంగా అందరికీ అందిస్తామని, భక్తులకు వాటర్ బాటిల్ ప్రతి ఒక్కరికి అందిస్తామని ఎంఎల్ఏ, ఈఓ వివరించారు. సుమారు 400 పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 27వ తేదీన శ్రీకాళహస్తి స్థానికులకు టికెట్ ధర లేకుండా ఉచిత దర్శనానికి అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలతో జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి ఈ నెల 25న ముఖ్యమంత్రి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గతంలోనే మూడు సార్లు సమన్వయ సమావేశం నిర్వహించామని తెలిపారు. సమావేశానికి ముందు ఆలయానికి చేరుకున్న మంత్రి స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వారికి వేద పండితులు ఆశీర్వచనం పలుకగా ఆలయ ఈ.ఓ బాపిరెడ్డి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో 'చేనేత'కు అండగా నిలవండి

## కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌తో మంత్రి సవిత

**విజయవాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో జరుగుతున్న భారత్ టెక్స్ -2025లో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ నుద్దేశించి భారత మండపంలో ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంతి సవిత ఆయనను కలిశారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర చేయూతనందించాలని ఆమె కోరారు. గడిచిన 5 ఏళ్లు నాటి పాలకుల అసమర్థత కారణంగా ఏపీలో చేనేత పరిశ్రమ నిర్వీర్యమైపోయిందన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించకపోవడంతో పాటు జగన్ ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహం లభించకపోవడంతో లక్షలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. చేసిన అప్పులు తీర్చలేక, ఉత్పత్తులు అమ్మకానికి నోచుకోక ఎందరో నేతన్నలు బలవన్మరణాలకు సైతం పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. 2024 ఎన్నికల్లో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత నుంచి చేనేత రంగానికి మంచిరోజులు ప్రారంభమయ్యాయన్నారు. కొద్ది నెలల కిందటే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. 2014-19 మధ్య ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం అమలు పథకాలన్నింటినీ మరోసారి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వాటితో చేనేత వస్త్రాలపై జీఎస్టీ మినహాయింపునకు సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. నేతన్నలకు 365 రోజులు పని కల్పించాలన్న లక్ష్యంతో నూతన టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేయబోతు న్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం అండగా ఉంటే నేతన్నలకు మరింత ఆర్థిక భరోసా కలిగించే అవకాశముంటుందని కేంద్ర మంత్రి గిరిరాజ్ దృష్టికి మంత్రి సవిత తీసుకెళ్లారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు సాయమందించాలని కోరారు. మంత్రి సవిత వినతులపై కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి తదితరులు పాల్గొన్నారు.

# ధార్మిక కార్యక్రమాలు భగవదనుగ్రహానికి మార్గాలు





**విజయవాడ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** మానవ జీవితంలో భగవంతుని అనుగ్రహం పొందేందుకు ఎన్నో మార్గాలు ఉన్నప్పటికీ వాటిలో ధార్మిక కార్యక్రమాల నిర్వహణ ద్వారా భగవంతుని అనుగ్రహం పొందడం అత్యుత్తమ మార్గమని విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేటర్ టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి అన్నారు. తాడేపల్లి ఆశ్రమం రోడ్ లోని బి.ఎ. విల్లా నివాసులు బొడ్డకాయల దుర్గాప్రసాద్, హైమావతి దంపతుల సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానం నిత్య అన్నదాన పదకానికి విరాళం గా సరఫరా చేస్తున్న 10 టన్నుల కూరగాయల వాహనానికి ఆదివారం ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల స్వామి మాట్లాడుతూ హిందువులు భక్తిప్రపత్తులతో దర్శించుకునే ఆరాధ్య దైవం, కలియుగ వైకుంఠం ఏడుకొండలపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సాయం చేసే అవకాశం సామాన్యులకు కూడా కల్పించడం ఎంతో ముదావహమన్నారు. ఈ మహత్కార్యానికి నగరంలో ఆద్యుడైన దివంగత మండవ కుటుంబరావు ఆశయాలను కొనసాగించేందుకు ఎంతో మంది సాధారణ భక్తులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇటీవల రాష్ట్రంలో ప్రభుత్వం మార్పు తర్వాత స్వామివారిని దర్శించుకునే భక్తులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తోందన్నారు. సమాజంలో ఎంతోమంది తమ తమ ఆకాంక్షల మేరకు సమాజ సేవకు వారి పరిధి మేరకు అందిస్తున్న సేవల్లో అన్నదానానిదే అత్యున్నత స్థానమన్నారు. మనం చేసే మంచి కర్మలే తిరిగి మనకు మంచి ఫలితాలు ఇస్తాయన్నారు. కూరగాయలను విరాళంగా అందించిన దుర్గాప్రసాద్, హైమావతి దంపతులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల క్రితం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆలోచనల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా స్వామి వారికి సేవ చేసుకునే అదృష్టం మాకు కలిగిందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మరడ నాగేంద్ర మాట్లాడుతూ ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని 2006లో ప్రారంభించడం జరిగిందని, రాష్ట్రంతో పాటు వేసి విదేశాలలోని స్వామివారి భక్తులు గత 18 సం.లుగా తిరుమల తిరుపతి దేవస్థానానికి కూరగాయలను వితరణగా అందిస్తున్నారన్నారు. దేవదేవుడుని దర్శించుకునే ప్రతి భక్తునికి దాతలు వితరణ చేస్తున్న కూరగాయలతోనే అన్నదానం నిర్వహిస్తోందన్నారు. లక్షలాది మందికి ప్రతిరోజు ఆహారాన్ని అందించడం ఎంతో కష్టమైన సేవ అని పేర్కొన్నారు. జీవితంలో స్థిరపడిన ప్రతిఒక్కరి విజయం వెనుక భగవంతుని కృప ఉంటుందన్నారు. భగవంతుని అనుగ్రహంతో, దాతల సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శీలంశెట్టి చిన్న, నాగేశ్వరరావు, యార్లగడ్డ ఉపేంద్ర, సుంకర శ్రీనివాసరావు, కంతేటి రాంమోహన్, వేమూరి ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తిరుపతిలో ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ దేవాలయాల సదస్సు





**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే అతిపెద్ద సమావేశమైన ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్, ఎక్స్‌పో (ఐటీసీఎక్స్) ఈ నెల 17 నుంచి 19 వరకు తిరుపతిలోని ఆశా కన్వెన్షన్స్‌లో జరుగనుంది. టెంపుల్ కనెక్ట్ వ్యవస్థాపకుడు గిరేష్ కులకర్ణి మానస పుత్రిక అయిన ఐటీసీఎక్స్ 2025, అంత్యోదయ ప్రతిష్ఠాన్ సహకారంతో నిర్వహించబోయే కార్యక్రమంతో ప్రపంచవ్యాప్తంగా దేవాలయ పర్యావరణ వ్యవస్థలను నెట్‌వర్క్ చేయడానికి, బలోపేతం చేయడానికి, ఆధునీకరించడానికి ఒక డైనమిక్ వేదికను అందిస్తూ, వారి గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని వేడుక జరుపుకుంటుంది. ఇది 58 దేశాలలో సుమారు 1581 భక్తి సంస్థల నుండి హైబ్రిడ్ భాగస్వామ్యాన్ని చూస్తుంది. ఎక్స్‌పోలో 111 మందికి పైగా స్పీకర్లు, 15 వర్క్‌షాప్‌లు, నాలెడ్జ్ సెషన్‌లు, 60 పైగా స్టాల్‌లను కలిగి ఉంటుంది. ఐటీసీఎక్స్ 2025 పర్యాటక మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఇన్క్రెడిబుల్ ఇండియా కార్యక్రమాల ద్వారా భారత ప్రభుత్వం నుండి మద్దతును పొందింది, మహారాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రజెంటింగ్ భాగస్వామిగా చేరింది. ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక, ఇతర భారతీయ రాష్ట్రాల నుండి భారత పురావస్తు శాఖ, పర్యాటక, ఎండోమెంట్స్ బోర్డుల మద్దతుతో ఈ సమావేశం మరింత బలపడింది.

## దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పడవల మోహన్ త్రినాథ్



**గూడూరు మేజర్ న్యూస్ :** ఆదివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మల్లవోలు గ్రామానికి చెందిన అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిగా, పిచ్చుక మూర్తి రాజు చేనేత విభాగం సభ్యునిగా, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా కారుపర్తి రత్నం, ప్రమాణస్వీకారం చేసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతలకు తనకు చేతనైనంత సేవా వారికి అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించాలి
## టి.పి.సి.సి. అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు
## సినీ నిర్మాత భిక్షపతి విజ్ఞప్తి



**అమరావతి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ నాయకులు సినీ నిర్మాత ముప్పు భిక్షపతి తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడను మర్యాదపూర్వకంగా హైదరాబాదు నగరంలోని గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ పటిష్టతకు తాను గట్టిగా కృషిచేస్తానని, బీ. సి. వర్గాలకు చెందిన తనకు మంచి గుర్తింపు సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని అర్హతలు వున్న తనకు రానున్న నామినేటెడ్ పోస్టులలో తనకు అవకాశం కల్పించాలని మనవి చేశారు. టి.పి.సి.సి. అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పరిశీలించగలమని హామీ ఇచ్చినట్లు భిక్షపతి తెలిపారు.

## నేడు ఘనంగా లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్స్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్ ప్రారంభోత్సవం

**అందుబాటు ధరలలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం**

**విజయవాడ వెళ్లే అవసరం లేకుండా అన్ని రకాల వ్యాధులకు చికిత్స**

**ఎల్లప్పుడు ప్రముఖ వైద్యుల పర్యవేక్షణ**

**ప్రారంభోత్సవం సందర్భంగా ఉచిత కన్సల్టెన్సీ**







**నందిగామ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చందర్లపాడు రోడ్డులోని నెహ్రూ నగర్ కెవిఆర్ కళాశాల ఎదురుగా ఈరోజు లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్ మరియు స్పెషాలిటీ క్లినిక్ ను గ్రాండ్ గా ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు మన్నె సత్యనారాయణ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, యన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య), తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. అందుబాటు ధరలలో అందరికీ మెరుగైన వైద్య సేవ అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామన్నారు. నందిగామ పరిసర ప్రాంత ప్రజలు విజయవాడ వెళ్లే అవసరం లేకుండా అన్ని రకముల వైద్యము అందిస్తున్నట్లు తెలిపారు. స్పెషలిస్ట్ కన్సల్టేషన్ అవైలబుల్, ఈసీజీ, టూడిఎకో, టీఎంటి , స్పెషలైజేడ్ హార్మోన్స్, థైరాయిడ్ ప్రొఫైల్ గంటలోనే రిపోర్ట్ ఇవ్వబడును, క్యాన్సర్ మార్కర్స్ , కార్డియాక్ ఇన్ఫిలిటీ హార్మోన్స్మార్కాస్, ఇన్ఫినిటీ హార్మోన్స్ ,ఇన్ఫెక్టిలిటీ హార్మోన్స్ ప్రత్యేక వైద్యం నిర్వహించ బడును. కీళ్లవాతము వైద్య నిపుణులు డాక్టర్ కొడాలి రమ్యశ్రీ ఎంబిబిఎస్ డిఎన్బి డిఆర్ఎన్బి రుమటాలజిస్ట్ కీళ్లవాతం కీళ్ల వాపులు, కండరాల వాపులు మొదలగు వ్యాధులకు ప్రత్యేక వైద్యురాలు ప్రతి మంగళవారము లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్స్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్లో అందుబాటులో ఉంటారు. ప్రారంభోత్సవ సందర్భంగా ఈరోజు ఉదయం 10 గంటల నుంచి ఐదు గంటల వరకు వారు ఉచితంగా ఉచిత సలహాలు ఇవ్వబడును. డాక్టర్ తాతినేని సందీప్ ఎండి పలమనాలజీ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు ఒంటి మీద దద్దుర్లు ఎలర్జీ నిద్రలేమి తనము ఆయాసము ఉపసము మొదలగు వ్యాధులకు ప్రత్యేక వైద్యులు వారి యొక్క ప్రత్యేక వైద్య సలహాలను ఈరోజు ఉదయము ఎనిమిది నుండి రెండు గంటల వరకు ఉచితంగా అందిస్తారు. డాక్టర్ కొల్లి వెంకట శివ కిరణ్ ఎంబిబిఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ అవైలబుల్ అండ్ కాల్ 24 అవర్స్ ఎట్ లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్స్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్ నందు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. నందిగామ పరిసర ప్రాంత ప్రజలు ఈరోజు జరిగే ప్రారంభోత్సవం కార్యక్రమానికి పాల్గొని క్లినిక్ సేవలను వినియోగించుకోవాలని మన్నె వెంకట సత్యనారాయణ తెలిపారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999